
2లో

మంచికల సుగుణమ్మ ను పరామర్శించిన మాజి ఎమ్మెల్యే అన్నా

RK అగ్ని న్యూస్
The Power Of Truth
9441533080 - 8309890844
జులై : 19 శనివారం సంపుటి : 29 సంచిక : 165

# తరగతులు..5 .., విద్యార్థులు 74 మంది...

## టీచర్ ఒక్కరే - ఇదీ బదిలీల ఎఫెక్ట్ ..!

**- ఉపాధ్యాయులు లేక నాలుగు తరగతుల విద్యార్థులు ఖాళీ బోర్డు వైపు చూపు...**







అగ్ని న్యూస్,పెద్దారవీడు (జులై 18): అది ఒక ప్రాథమిక పాఠశాల. ఐదు తంగతులు ఉన్నాయి. 74 మంది విద్యార్థులు ఆయా తరగతుల్లో విద్య అభ్యసిస్తారు. విద్యార్థులు ఉన్నారు, తరగతి గదులు ఉన్నాయి, కానీ చదువులు చెప్పాల్సిన గురువు ఒక్కరే కావడం విశేషం. ఇటీవల నిర్వహించిన కౌన్సిలింగ్ ప్రక్రియ లో ఇలాంటి దయనీయమైన పరిస్థితి ఏర్పడింది. ఇంతకీ ఇదెక్కడ అనుకుంటున్నారా? మండలం లోని గుండంచర్ల ప్రాథమిక పాఠశాల 5 తరగతులకు ఒకే ఉపాధ్యాయుడు,సాధారణంగా ప్రాథమికోన్నత పాఠశాలలో సబ్జెక్టు టీచర్ ఉంటారు. విద్యార్థులు ఎక్కువుంటే ఇంకా అదనపు ఉపాధ్యాయులు ఉంటారు. అయితే ఇందుకు భిన్నంగా 5 తరగతులు 72 మంది విద్యార్థులకు ఒక్కరే ఉపాధ్యాయురాలుంటే? ఇక ఆ బడి ఎలా నడుస్తుందో? పాఠాలు ఎలా చెబుతారో? ప్రత్యేకంగా చెప్పనక్కర లేదు. తాజాగా జరిగిన ఉపాధ్యాయుల బదిలీ పుణ్యమా అని ఆ పాఠశాలలో ఏర్పడిన పరిస్థితి ఇది. ఉపాధ్యాయుల బదిలీలు హేతుబద్ధంగా ఉండాలని ప్రభుత్వం నిర్ణయించింది. పది మంది విద్యార్థులున్న పాఠశాలకు సైతం ఇద్దరు టీచర్లను ఉండాలని సూచించింది. పెద్దారవీడు మండలం గుండంచర్ల ప్రాథమికోన్నత పాఠశాలలో మాత్రం ఇందుకు భిన్నమైన స్థితి నెలకొంది. ఒకటి నుంచి 5 తరగతి వరకూ మొత్తం 72 మంది విద్యార్థులకు ఒక్కరే ఉపాధ్యాయుడు ఉన్నారు. ప్రభుత్వం చెప్పింది ఒకటి గుండంచర్ల ప్రాథమిక పాఠశాలలో జరిగేది మరొకటి ప్రతి పాఠశాలకి 5 మంది టీచర్లు చొప్పున కేటాయించామని చెప్పారు అయితే మా గ్రామంలో 74 మంది విద్యార్థులు ఉండగా ఒక్కరే ఉపాధ్యాయులు ఉన్నారు. ఆ ఉపాధ్యాయుడు ఒక తరగతిలో ఉండగా మిగతా నాలుగు తరగతులు విద్యార్థులు గందరగోళంలో పడి వున్నారు. మిగతా నాలుగు తరగతుల విద్యార్థులు ఖాళీ బోర్డు వైపు చూసుకుంటూ వున్నారు. జిల్లా విద్యాశాఖ అధికారులు మా యొక్క సమస్యను గమనించి మా పాఠశాలకు ఉపాధ్యాయులను పంపించగలరని గ్రామస్తులు కోరుచున్నారు. బడికి పంపేందుకు ఇష్టపడని తల్లిదండ్రులు ఉపాధ్యాయులు లేకపోవడంతో పిల్లలకు సక్రమంగా తరగతులు 2లో

# నల్లకుంట్ల హత్య కేసు లో ముద్దాయిలు అరెస్ట్




- వివరాలు వెల్లడించిన సిఐ ప్రభాకర్

అగ్ని న్యూస్,దోర్నాల(జులై 18): మండలం లోని నల్లకుంట్ల లో ఇటీవల జరిగిన హత్య కేసులో ముద్దాయిలను పెద్ద దోర్నాల ఎస్సై వి మహేష్ తన సిబ్బందితో అరెస్ట్ చేశారు. ఈ సందర్భంగా శుక్రవారం యర్రగొండపాలెం సీఐ ప్రభాకర్ రావు, ఎస్ఐ మహేష్ లు మీడియా సమావేశంలో వివరాలు వెల్లడించారు. పీర్ల పండుగ సందర్భంగా గ్రామానికి చెందిన బైరబోయిన వెంకటేశ్వర్లు ను, నల్లగుంట్ల గ్రామంలో కత్తులతో దాడి చేసి హత్య చేసినట్టు పోలీసులు 2లో

### వైసీపీ రాష్ట్ర మైనార్టీ విభాగ కార్యదర్శిగా

# దూదేకుల పెద్ద మస్తాన్



అగ్ని న్యూస్,తర్లుపాడు (జులై 18): వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర మైనార్టీ విభాగ కార్యదర్శిగా తర్లుపాడు మండల సర్పంచుల సంఘం అధ్యక్షుడు దూదేకుల పెద్ద మస్తాన్ ను నియమించారు. ఈ మేరకు పార్టీ కేంద్ర కార్యాలయం నుంచి ఉత్తర్వులు జారీ చేశారు. బుడ్డపల్లి సర్పంచ్ గా ఉన్న మస్తాన్ కి రాష్ట్ర స్థాయి పదవి రావడం పట్ల ఆయన స్నేహితులు, శ్రేయోభిలాషులు సంతోషం వ్యక్తం చేశారు. కాగా తనకు రాష్ట్ర పదవి రావడం కోసం సహకరించిన నియోజకవర్గ ఇన్చార్జి అన్నా రాంబాబు కి, మస్తాన్ కృతజ్ఞతలు తెలిపారు.

## నేడు నియోజకవర్గంలో మంత్రి డోలా పర్యటన



అగ్ని న్యూస్,మార్కాపురం (జులై 18): మార్కాపురం నియోజకవర్గంలో రాష్ట్ర సాంఘిక సంక్షేమ మంత్రి డోలా బాల వీరాంజనేయ స్వామి, జిల్లా కలెక్టర్ తమీమ్ అన్సారీయ, మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణ రెడ్డి లు శనివారం పలు అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలలో పాల్గొననున్నారు. ఉదయం 9 గం.లకు మార్కాపురం మున్సిపల్ కార్యాలయం పరిసరాలలో స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణ ఆంధ్ర కార్యక్రమంలో పాల్గొని, 9:40 ని.లకు మార్కాపురం గవర్నమెంట్ హాస్పిటల్ నందు ఐ సి యు విభాగం, థైరాయిడ్ మెషిను ప్రారంభించనున్నారు. అలాగే 11 లకు తర్లుపాడు గవర్నమెంట్ హాస్పిటల్ నందు నూతన బిల్డింగ్ ప్రారంభం చేయనున్నారు. 11:40 ని . లకు తర్లుపాడు ఎస్సీ కాలనీ నందు సూపరిపాలన తొలి అడుగు కార్యక్రమం,12 గం.లకు శీతనాగులవరం 2లో

RK అగ్ని న్యూస్ The Power Of Truth

19 శనివారం , జులై 2025

## మంచికల సుగుణమ్మ ను పరామర్శించిన మాజి ఎమ్మెల్యే అన్నా

మొదటి పేజి తరువాయి ...

అగ్ని న్యూస్,మార్కాపురం (జులై 18): ఆస్టర్ రమేష్ హాస్పిటల్ నందు కొనకనమిట్ల మండలం గనివానిపాడు గ్రామానికి చెందిన మంచికల సుగుణమ్మ కాలు ఆపరేషన్ చేయించుకొని హాస్పిటల్ లో ఉండగా విషయం తెలుసుకున్న గిద్దలూరు మాజి శాసనసభ్యులు, మార్కాపురం నియోజకవర్గ వైయస్సార్సీపీ సమన్వయకర్త అన్నా రాంబాబు, సుగుణమ్మ ను పరామర్శించి వైద్యులకు మెరుగైన వైద్యం అందించాలని కోరడం జరిగింది. అన్నా వెంట స్థానిక నాయకులు ఉన్నారు.

## తరగతులు..5 .., విద్యార్థులు 74 మంది...

మొదటి పేజి తరువాయి ...

జరగట్లేదు. తల్లిదండ్రులు సైతం బడికి పంపేందుకు ఇష్టపడట్లేదు. ఈ పరిస్థితి ఇలాగే కొనసాగితే విద్యార్థుల సంఖ్య పడిపోయే అవకాశం కనిపిస్తోంది. విద్యార్థుల భవిష్యత్తు దృష్టిలో పెట్టుకొని వెంటనే సమస్య పరిష్కారించాలని తల్లిదండ్రులు, విద్యార్థులు కోరుతున్నారు.

## నల్లకుంట్ల హత్య కేసు లో ముద్దాయిలు అరెస్ట్

మొదటి పేజి తరువాయి ...

వెల్లడించారు.పాత కక్షల నేపథ్యంలో ఈ హత్య జరిగిందని, 2022లో జరిగిన మరోహత్యకు ప్రతీకారంగా ఈ దాడికి పాల్పడ్డారని తెలిపారు. అరెస్ట్ అయిన నిందితుల వివరాలు పెద్ద దోర్నాల పోలీసులు వెల్లడించారు. హత్య కేసులో మొద్దు తిరుపతి రావు (44),బైరబోయిన బాల తిరుమలయ్య (58),మొద్దు వెంకటేశ్వర్లు (65), మొద్దు రాము కుమార్ (21) లతో పాటు మరో మైనర్ ఉన్నట్లు తెలిపారు. దోర్నాల ఎస్సై మహేష్ ఆధ్వర్యంలో, కోర్రప్రోలు వద్ద నిందితులను అరెస్ట్ చేసినట్లు సీఐ ప్రభాకర్ రావు తెలిపారు.కేసు క్రైం నెంబర్ 81/2025 గా నమోదు చేసి, దర్యాప్తు చేపట్టారు. ఈ మీడియా సమావేశంలో ఎర్రగొండపాలెం సర్కిల్ ఇన్స్పెక్టర్ ప్రభాకర్ రావు, పెద్ద దోర్నాల ఎస్ ఐ వి మహేష్, పెద్ద దోర్నాల పోలీస్‌సిబ్బంది పాల్గొన్నారు .

## నేడు నియోజకవర్గంలో మంత్రి డోలా పర్యటన

మొదటి పేజి తరువాయి ...

గ్రామం నందు నూతన సిమెంట్ రోడ్ కు శంకుస్థాపన, సూపరిపాలన తొలి అడుగు కార్యక్రమంలో పాల్గొననున్నారు. 1 గం.కు బోడపాడు గ్రామములో నూతన సి సి రోడ్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొననున్నారు.




## కాటంరాజు ఆలయం వద్ద సెల్ ఫోన్ టవర్ ఏర్పాటు చేయాలి



అగ్నిన్యూస్,మార్కాపురం(జులై18):వేణుతల కాటంరాజు గంగాభవాని దేవస్థానం వద్ద బీఎస్ఎన్ఎల్ యొక్క సెల్ ఫోన్ టవర్ ను ఏర్పాటు చేయవలసిందిగా అభ్యర్థిస్తూ కాటమరాజు ఆలయ కమిటీ సభ్యులు బిఎస్ఎన్ఎల్ అధికారులు శ్రీనివాస్ రెడ్డిని కలిసివినతి పత్రాన్ని అందజేయడం జరిగింది. ప్రతి గురు ఆదివారాల్లో సుమారు 500 మంది పైగా భక్తులు తమ మొక్కులు తీర్చుకునేందుకు ఆలయ పరిసరాలకు వచ్చి ఉంటున్నారని అక్కడ సిగ్నల్ లేని కారణంగా ఎలాంటి విపత్కరమైన పరిస్థితులు ఉన్న అత్యవసరమైన పరిస్థితులు వచ్చిన సెల్ఫోన్ లేని కారణంగా సమాచారాన్ని ఇతర ప్రాంతాల వారికి చేరవేయడం అత్యంత ఇబ్బందికరంగా ఉందని కాటంరాజు తిరుణాల సందర్భంగా గాని కార్తీక మాసం సందర్భంలో గానీ లక్షలాదిగా వస్తున్నటువంటి ఆంధ్ర తెలంగాణ తమిళనాడు కర్ణాటక ప్రాంతాల భక్తులకు తీవ్ర అసౌకర్యంగా ఉందని గతంలో మార్కాపురం సబ్ కలెక్టర్ కు వినతిపత్రాన్ని సమర్పించి ఉన్నామని కావున తమరు దయవుంచి సెల్ఫోన్ టవర్ ఏర్పాటు చేయవలసిందిగా కోరుతూ వినతి పత్రాన్ని అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ గుమ్మా గంగరాజు యాదవ్, ముఖ్య బాధ్యులు పి ఎల్ పి యాదవ్, కమిటీ కార్యదర్శి బుర్రి చిన్న వెంకటేశ్వర్లు యాదవ్ ఉన్నారు.

## ప్రభుత్వ సర్వజన వైద్యశాలలో వర్షం కారణంగా విద్యుత్తు కు అంతరాయం





- జనరేటర్ సౌకర్యం ఉన్న ఉపయోగించని అధికారులు
- తీవ్ర అవస్థలు పడుతున్న రోగులు, చిన్నపిల్లలు వృద్ధులు మహిళలు బాలింతలు

అగ్నిన్యూస్,మార్కాపురం(జులై18):గురువారం రాత్రి కురిసిన వర్షానికి ప్రభుత్వ సర్వజన వైద్యశాలలో విద్యుత్తుకు అంతరాయం ఏర్పడింది.జనరేటర్ సౌకర్యం ఉన్న అధికారులు వాటిని ఉపయోగించక పోవడంతో రోగులు,చిన్నపిల్లలు వృద్ధులు,మహిళలు, బాలింతలు తీవ్ర అవస్థలు ఎదుర్కొన్నారు.ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి ఆసుపత్రికి వస్తున్న సమాచారాన్ని తెలుసుకున్న వైద్యశాఖ అధికారులు జనరేటర్ ఆన్ చేసి గ్రౌండ్ ఫ్లోర్ వరకు కరెంట్ సరఫరా చేశారు. ఐసీయూ ,డాక్టర్స్, ఓపి, ఎక్రే రూమ్ లను ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి పరిశీలించారు.ఓపిలో నిలబడి ఉన్న పేషంట్ల వివరాలు అడిగి తెలుసుకొని వారికి తక్షణం వైద్యం అందించాలని ఎమ్మెల్యే కందుల నారాయణ రెడ్డి వైద్యులకు సూచించారు.

అగ్ని దిన పత్రికలో మీ ఇష్టమైన వారికి జన్మదిన శుభాకాంక్షలు తెలపండి
కేవలం 499/- మాత్రమే only soft copy

# ప్రకృతి వ్యవసాయంపై ఆర్ ఎస్ కే సిబ్బందికి శిక్షణ కార్యక్రమం



అగ్నిన్యూస్,యర్రగొండపాలెం(జులై18): మండలంలోని ఆర్ఎస్కే 3 లో వై.పాలెం, పుల్లల చెరువు మండలం ఆర్ ఎస్ కే సిబ్బంది కి ప్రకృతి వ్యవసాయం పైన మూడు రోజుల ట్రైనింగ్ లో భాగంగా మొదటి రోజు శిక్షణ శుక్రవారం ప్రారంభమైనది. మొదటగా ప్రార్థన గీతంతో మొదలు చేసుకుని మొదటగా ఆర్ ఎస్ కే సిబ్బందితో ప్రకృతి వ్యవసాయంపై పరీక్ష నిర్వహించి వారికి ప్రకృతి వ్యవసాయం పైన ఎంత అవగాహన అనేది తెలుసుకోవడం జరిగింది.న ఏ డి ఏ ప్రకృతి వ్యవసాయంలో ప్రాముఖ్యమైనది పి.ఎం.డి.ఎస్ వేయడం వలన భూమి అనేది ఎన్నో పోషకాలతో సారవంతమై ఒక మొక్క ఉదాహరణకు ఒక 100 రకాల పోషకాలను ఒక మొక్క అనేది 40శాతం కాండం తీసుకుంటుంది 30శాతం వేర్లు తీసుకుంటాయి మిగిలిన 30% అనేది వేర్ల ద్వారా భూమిలోకి పోషకాలను విసర్జిస్తాయని సైన్స్ పరంగా కూడా స్పష్టంగా తెలియజేశారు.ప్రధాన పంట చుట్టూ వేసేటువంటి బోర్డర్ క్రాప్స్ గురించి ఎరపంటల గురించి చెప్పడం జరిగింది.పి యం డి ఎస్ వేయడం వలన భూమిలో సారవంతం పెరిగి ఎరువులు,పురుగుల మందులు వాడకం తగ్గుతాయి అదేవిధంగా పంటలో మిత్ర పురుగులు పెరిగి శత్రువు పురుగుల శాతం తగ్గుతాయి వీటివల్ల పంటకి మంచి లాభాలు వస్తాయి.సార్వత్రిక సూత్రాలలో ఉన్న 365 రోజులు పంటలు వేస్తూ పంట వై విద్యుత ప్రతి సూత్రం గురించి చెప్పడం జరిగింది. ఏ ఓ నీరజ మాట్లాడుతూ ప్రకృతి వ్యవసాయం అంతర పంటలు వేసే విధానం గురించి అంతర పంటలు వల్ల వచ్చే లాభాల గురించి తెలియజేయడం జరిగింది. ప్రతి వి ఏ ఏ పరిధిలో రైతులతో వేయించాలని, అదేవిధంగా వి ఏ ఏలు కూడా వేయాలని చెప్పడం జరిగింది.ఏ ఓ గోపి ప్రకృతి వ్యవసాయం అంతర పంటల గురించి చెప్పడం జరిగింది.యం టి మద్దయ్య ప్రకృతి వ్యవసాయాన్ని మహిళా సంఘాల ద్వారా ఎలా తీసుకెల్లె విధానం గురించి వివరించడం జరిగింది. ఇలా వెళ్ళడం వలన ప్రకృతి వ్యవసాయం గురించి రైతులందరికీ తొందరగా చేరడం జరుగుతుంది. వై ఆర్ కే బ్రహ్మయ్య ప్రకృతి వ్యవసాయంలో ఉన్నటువంటి సైన్స్ గురించి చెప్పడం జరిగింది. సైన్స్ బిహాండ్ నేచురల్ ఫామింగ్ వాటి యొక్క అవగాహన తెలపడం జరిగింది. రైతు చక్రపాణి తన పొలంలో వేసినటువంటి ఏటీఎం కూరగాయల మోడల్ గురించి అదేవిధంగా వారి పొలములో వేసినటువంటి ఏ గ్రేడ్ మోడల్ గురించి వారి మాటలలో వారి అనుభవాలను అందరికీ చెప్పడం జరిగింది. శిక్షణ కార్యక్రమానికి హాజరైన వారిలో ఏ డి ఏ వెంకటరమణ,యం ఏ ఓ కె.నీరజ ,(వై.పాలెం) యం ఏ ఓ వి.గోపిక్రిష్ణ, (పుల్లల చెరువు) వైపి- కే.బ్రహ్మయ్య ఏపీ సీఎన్ ఎఫ్, యం టి మద్ధయ్య (ఏపీ సీఎన్ ఎఫ్ ) సిబ్బంది, ఆర్ ఎస్ కే సిబ్బంది ఉన్నారు.

# సియం రిలీఫ్ ఫండ్ చెక్కులను పంపిణీ చేసిన ఎమ్మెల్యే కందుల సతీమణి వసంత లక్ష్మి



అగ్నిన్యూస్,తర్లుపాడు(జులై18): మండలంలో మార్కాపురం శాసనసభ్యులు కందుల నారాయణ రెడ్డి సతీమణి కందుల వసంత లక్ష్మి సియం రిలీఫ్ ఫండ్ చెక్కులను అందజేశారు. గ్రామానికి విచ్చేసిన కందుల వసంత లక్ష్మీకి మహిళలు పూల మాలతో శాలువతో సత్కరించారు. అనంతరం తర్లుపాడు గ్రామం కు చెందిన కొలగట్ల కోటిరెడ్డి, చెన్నారెడ్డి పల్లి గ్రామం కు చెందిన కోటపాటి లోకేష్ రెడ్డి, బుడ్డపల్లి గ్రామానికి చెందిన బండారు లక్ష్మి, మేకలవారిపల్లి గ్రామానికి చెందిన బత్తుల బాలరాజు, కలుజువ్వల పాడు గ్రామానికి చెందిన సిరిపురపు కోటయ్య కు ఇంటి వద్దకు వెళ్లి వారికి ఎమ్మెల్యే సతీమణి కందుల వసంత లక్ష్మి అందజేశారు. లబ్ది దారులు కందుల కుటుంబానికి కూటమి ప్రభుత్వమునకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం గ్రామంలోని మహిళల తో మాట్లాడి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. సిసి రోడ్లు ప్రతి గ్రామం లో వేస్తామని అన్నారు. వచ్చిన సంవత్సరంలో కొంత మేర సిసి రోడ్లు నిర్మాణం జరిగాయని వేయాల్సిన వాటికి మంజూరు వచ్చిన వెంటనే రోడ్లు వేస్తామని అన్నారు.అర్హత కలిగిన ప్రతి ఒక్కరికి కూటమి ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలు ప్రతి ఒక్కరికి అందేల చేస్తామని అన్నారు.ఈ కార్యక్రమంలో తర్లుపాడు టిడిపి నాయకులు గౌతుకట్ల సుబ్బయ్య, ఈర్ల పెద్ద కాశయ్య, షేక్ ఖాసీం వలి,స్కూల్ చైర్మన్ వెన్నా రాజా రామ్ రెడ్డి, దొడ్డా సుబ్బారెడ్డి, గోసు వెంకటేశ్వర్లు,మేకల వెంకట్, వెన్నా వెంకటరెడ్డి, కుందురు కాసిరెడ్డి,మంగళకుంట టిడిపి నాయకులు నంబుల లక్ష్మయ్య,బుడ్డపల్లి టిడిపి నాయకులు నంద్యాల కాసయ్య, చెన్నారెడ్డి పల్లి టిడిపి నాయకులు అరికట్ల వెంకటేశ్వరరెడ్డి, కోటపాటి వెంకటరెడ్డి, కుందురు సత్యనారాయణ రెడ్డి, కలుజువ్వాలపాడు టిడిపి నాయకులు మేకల అచ్చిరెడ్డి, మేకల నాగార్జున, కూనపులి మహేష్, టి శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# చట్లమిట్ల సొసైటీ ద్వారా రైతులకు మేలు చేయాలి



## - సొసైటీ అధ్యక్షుడు బోడి రెడ్డికి సూచించిన.. గూడూరి ఎరిక్షన్ బాబు

అగ్నిన్యూస్,పెద్దారవీడు(జులై18):మండలంలోని చట్లమిట్ట సొసైటీ అధ్యక్షులు గా వెన్న బోడి రెడ్డి నియమితులయ్యారు. యర్రగొండపాలెం టీడీపీ ఇన్ చార్జ్ గూడూరి ఎరిక్షన్ బాబును సన్మానించి వారికి కృత్తతలు తెలియజేశారు.అనంతరం ఎరిక్షన్ బాబు మాట్లాడుతూ చట్లమిట్ట సొసైటీ పరిధిలో ఉన్నటువంటి గ్రామాలలో రైతు సోదరులు సొసైటీ బ్యాంకు ద్వారా వచ్చు లోన్లను రైతు సోదరులు ఉపయోగించుకొని బ్యాంకు ని రైతులను అభివృద్ధి పథంలో నడిపించాలని ఈ సొసైటీని నియోజకవర్గంలోనే మొదటి స్థానంలో నడిపించాలని కోరారు.ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు మెట్టు శ్రీనివాసరెడ్డి, మాజీ అధ్యక్షులు గొట్టం శ్రీనివాస్ రెడ్డి ,చంద్రగుంట్ల నాగేశ్వరరావు, ఐటీడీపీ జిల్లా అధ్యక్షులు నక్కా శ్రీను, సర్పంచ్ ఆకుమళ్ళ శ్రీనివాసల రెడ్డి, సుబ్బరామిరెడ్డి, తోకల ఎల్లయ్య, పాల్గొన్నారు.

ప్రపంచం ఇప్పుడు మీ చేతిలో :
అగ్ని దిన పత్రికలో మీ ఇష్టమైన వారికి జన్మదిన శుభాకాంక్షలు తెలపండి
కేవలం 499/- మాత్రమే only soft copy

## సైబర్ మోసాలు , ఫోక్సో చట్టాలపై అవగాహన



యం ఈ ఓ,యస్సై చౌడయ్య

అగ్నిన్యూస్,యర్రగొండపాలెం(జులై18): మండల విద్యాశాఖాధికారి పి. ఆంజనేయులు అధ్యక్షతన జరిగిన ప్రధానోపాధ్యాయులకు అవగాహన సదస్సులో మాట్లాడుతా పిల్లలను లైంగిక నేరాలనుండి తప్పించటానికి , కాపాడటానికి ఫోక్సో చట్టము ఉందనీ దీనిపై అందరూ అవగాహన కలిగివుండాలనీ , మన పాఠశాలలో విద్యార్థులు- తల్లిదండ్రులకు అవగాహన కలిగించాలనీ తెలిపారు. అలాగే నేటి కాలంలో కంప్యూటర్ ఆధునిక సాంకేతిక తో ప్రతీ ఒక్కరూ సైబర్ నేరగాళ్ల ఉచ్చులో పడుతూన్నారనీ వాటిపై జాగరూకత వుండాలనీ సూచించారు.ఇక మరీ ముఖ్యంగా బ్యాంకింగ్ లావాదేవీలకు సంబంధించి వివిధ లింకులు పంపి మన ద్వారా పాస్ వర్డ్ తెల్సుకుని మన డబ్బులు మొత్తం పోవటం చూస్తుంటామనీ ఇలాంటి వాటిపై ఉపాధ్యాయులు గి మీరూ జాగరూకతతో వుండాలనీ సమాజాన్ని మేల్కొల్పావనీ పిలుపునిచ్చారు. ముఖ్య అతిథి యస్సై చౌడయ్య మాట్లాడుతూ ఫోక్సో చట్టం , సైబర్ మోసాలపై అవగాహన తో వుంటే సమస్యలు దరిచేరవన్నారు.ఫోక్సో చట్టం లైంగిక నేరాలనుండి పిల్లలను రక్షించటానికి ఒక ప్రత్యేక చట్టమనీ లైంగిక వేధింపులు , అశ్లీల చిత్రాల నుంచి వారినీ రక్షించటానికి , ప్రత్యేక కోర్టులున్నాయనీ ఈచట్టం అమలుకు మహిళా శిశు సంరక్షణ శాఖ ప్రత్యేక చర్యలు తీసుకుంటుందనీ బాలల శ్రేయస్సే ప్రధానంగా పనిచేస్తుందనీ , ఎటువంటి సమస్యలు మీ దృష్టికి వచ్చినా వెంటనే పోలీసులకు సమాచారం యివ్వాలనీ తెలియచేశారు.పిల్లల భౌతిక, శారీరక , మానసిక దాడులకు పాల్పడిన ప్రతీ ఒక్కరినీ ఫోక్సో చట్టం క్రింద శిక్షించటం జరుగుతుందనీ , పిల్లల తో పాటు తల్లిదండ్రులకు అవగాహన కల్పించాలన్నారు. సైబర్ నేరగాళ్లు అంటే ఎవరో కాదు ఎక్కడో వుండరనీ , కంప్యూటర్ సాంకేతిక పరిజ్ఞానం వుండే ఎవరైనా నేటి కాలంలో ఇలాంటి మోసాలకు పాల్పడుతున్నారని, ఏ ప్రభుత్వ కార్యాలయాలవారు కూడా మిమ్మలను ఒటీపీ లు అడుగరరనీ అవగాహనే వీటికి శ్రీరామరక్ష అనీ , జాగరూకతే మిమ్మలను కాపాడూతుందనీ , మీరు మీ పిల్లల చేతికి ఈ ఫోన్ లు యివ్వటం వలన వారు వివిధ రకాల లింక్ ల పై టచ్ చేయటం వల్ల మీకు తెలీకుండా మీ డబ్బులు ఖాళీలయితయనీ గుర్తించాలన్నారు.మరోముఖ్య అతిథి యస్ బి ఐ మేనేజర్ నాగేంద్ర మాట్లాడుతూ నేటి కాలంలో ఆధునిక సాంకేతికత ద్వారా వివిధ రకాల లింక్ లు ఫోన్ లకు పంపించి సంబంధించిన ఓటిపీ ద్వారా వ్యక్తుల ఖాతాల నుండి డబ్బులు కొట్టేస్తున్నారనీ , బ్యాంకుల వారు ఎటువంటి ఒటీపీ సమాచారం అడగరనీ , ఎన్ని సార్లు సెల్ ఫోన్ లకు మెసేజ్ లు పంపి సమాచారం తెలియచేసినా మోసగాళ్ల ఉచ్చులో పడుతున్నారనీ వాటిపై తల్లిదండ్రులకు అవగాహన కల్పించాలని తెలిపారు.పిల్లలకు ఫోన్ లివ్వకుంటే సగం మోసాలు అరికట్టవచ్చన్నారు.యంఇఓ2 మల్లూ నాయక్ మాట్లాడుతూ మనం తెల్సంకోవటం మనకు అవసరమనీ , తల్లిదండ్రులను మేల్కొలపటం మనబాధ్యతనీ గుర్తించాలన్నారు.విద్యార్థులకు చదువుతో పాటు ఇటువంటి సమస్యలపై అవగాహన కల్పించాల్సిన బాధ్యత మనపైవుందనీ , లైంగిక వేధింపులకు పాల్పడిన ఎవరైనా శిక్షార్హులేని తెలియచేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో యంఇఓ లు ఆంజనేయులు,మల్లూ నాయక్, ఎస్సై, ఎస్.బి ఐ మేనేజర్, ప్రధానోపాధ్యాయులు సిఆర్ యంటీలు, ఐఈటీచర్లు సాదిక్ చెన్నకేశవు లు , సురేష్ పాల్గొన్నారు. అనంతరం సమగ్ర శిక్ష నుండి మంజూరైన 4 వీల్ చైర్లు దివ్యాంగులకు పంపిణీ చేసిన్నట్లు యం ఈ ఓ తెలిపారు.

## 20 వ బూత్ పరిధిలో సు పరిపాలనలో తొలి అడుగు కార్యక్రమం



– పాల్గొన్న ఏ ఏం సి చైర్మన్ చేకూరి సుబ్బారావు

అగ్నిన్యూస్,యర్రగొండపాలెం(జూలై 18): పట్టణంలోని వేగినాటి కోటయ్య బజారు, ఎస్ బి ఐ బజారు, 20వ బూత్ ఇంచార్జ్ పమిడిమర్రి కిషోర్ పరిధిలో సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో ఏ ఏం సి చైర్మన్ చేకూరి సుబ్బారావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఇంటింటికి తిరిగి కరపత్రాలను పంచారు. ఏడాది కూటమి ప్రభుత్వ పాలనలో ప్రజలకు అందిన సంక్షేమం, అభివృద్ధి కార్యక్రమాలను వివరించారు. కార్యక్రమంలో యర్రగొండ పాలెం క్లస్టర్ ఇంచార్జ్ లు షేక్ మస్తాన్ వలి (మ్యాక్స్), కంచర్ల సత్యనారాయణ గౌడ్, వేగినాటి శ్రీను, యూనిట్ ఇంచార్జ్ లు తోట మహేష్ నాయుడు, నక్కా రాములు, బూత్ ఇంచార్జ్ లు బొందిలి కిషోర్ సింగ్, కేశనపల్లి మల్లికార్జున, షేక్ వలి, కంచర్ల వెంకట్రావు గౌడ్, ఇమ్మడిశెట్టి శివకృష్ణ, షేక్ యూసుఫ్, నానా నాగేశ్వరరావు, నెమలిపురి సురేష్, కొప్పర్తి వెంకటరెడ్డి, కాశిరెడ్డి సంజీవ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## కొలభీమునిపాడు సర్పంచ్ చిట్రెడ్డి సుబ్బారెడ్డి మృతి



– నివాళులు అర్పించిన మాజీ ఎమ్మెల్యే కేపీ

అగ్ని న్యూస్,మార్కాపురం (జూలై 18) : మండలం లోని కొలబీమునిపాడు సర్పంచ్ చిట్రెడ్డి సుబ్బారెడ్డి మృతి చెందారు. విషయం తెలుసుకున్న వైసీపీ సీనియర్ నాయకులు, మాజీ ఎమ్మెల్యే కెపి కొండారెడ్డి, సర్పంచ్ సుబ్బారెడ్డి పార్థీవ దేహానికి నివాళులు అర్పించి, వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. వీరి వెంట వైకాపా ముఖ్య నాయకులు పలువురు పాల్గొన్నారు.

ప్రపంచం ఇప్పుడు మీ చేతిలో :
అగ్ని దిన పత్రికలో మీ ఇష్టమైన వారికి జన్మదిన శుభాకాంక్షలు తెలపండి
కేవలం 499/- మాత్రమే only soft copy

## ఇంటింటికి కాంగ్రెస్, ప్రజా సమస్యల పరిష్కారానికి కాంగ్రెస్ ప్రజా పోరు



అగ్నిన్యూస్,మార్కాపురం(జూలై 18): మార్కాపురంలో పట్టణంలో కాంగ్రెస్ నాయకులు మూడో వార్డు పరిధిలో గల సుందరయ్య కాలనీని శుక్రవారం సందర్శించారు. అక్కడ ప్రజలను అడిగి వాళ్ళ యొక్క సమస్యలను తెలుసుకున్నారు. అయితే ఇక్కడ ఆ కాలనీ ఏర్పడి 24 సంవత్సరాలు అయిన ఇప్పటికీ సరైన రోడ్లు లేవని తాగునీటి వసతి లేదని ఇప్పటివరకు ఇళ్ల పట్టాలు మంజూరు కాలేదని అక్కడ ప్రజలు వివరించారు. పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సయ్యద్ ఇమ్రాన్ ఆధ్వర్యంలో సుందరయ్య కాలనీ లోని ఇంటింటికి వెళ్లి ప్రజా సమస్యలు అడిగి తెలుసుకున్నారు. పార్టీ మైనార్టీ జిల్లా ఉపాధ్యక్షులు షేక్ మహబూబ్ వలి మాట్లాడుతూ ప్రభుత్వం వెంటనే స్పందించి వారి సమస్యలను తీర్చాలని మీడియా ద్వారా ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా మహిళా అధ్యక్షురాలు రిహానాబాను, జిల్లా ప్రధాన కార్యదర్శి షేక్ సుభాని, తర్లుపాడు మండల అధ్యక్షులు షేక్ హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు.

## సిద్దినాయనపల్లి లో సు పరిపాలనలో తొలి అడుగు



అగ్నిన్యూస్,పెద్దారవీడు(జులై 18): నియోజకవర్గం టీడీపీ ఇంచార్జి గూడూరి ఎరిక్షన్ బాబు ఆదేశాల మేరకు మండలంలోని సిద్దినాయనపల్లి గ్రామం లో సుపరిపానలో తొలి అడుగు కార్యక్రమం టీడీపీ నాయకులు శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్బంగా మండల టీడీపీ అధ్యక్షులు మెట్టు శ్రీనివాస రెడ్డి, మండల పార్టీ మాజీ అధ్యక్షులు, క్లస్టర్ ఇంచార్జి గొట్టం శ్రీనివాస రెడ్డి ఆధ్వర్యంలో డోర్ టు డోర్ నిర్వహించి, మై టీడీపీ యాప్ ఎలా ఉపయోగించాలో కే ఎస్ ఎస్, బూత్ ఇంచార్జి లకు వివరించటం జరిగింది. అలాగే సు పరిపాలనలో భాగంగా ప్రతి ఒక్కరూ సంతోషం వ్యక్తం చేస్తున్నారని, సంక్షేమం, అభివృద్ధి దిశగా రాష్ట్రం ప్రయాణిస్తుందని తెలిపారు. అనంతరం ఇంటింటికి వెళ్లి కరపత్రాలను పంపిణీ చేసి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అయిన తల్లికి వందనం, దీపం పథకం కార్యక్రమాలను నాయకుల బృందం ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు సింగారెడ్డి అచ్చిరెడ్డి, మూడమంచు బాలరాజు, రుద్రపాటి శ్రీను, బిళ్ళ బాలానగయ్య, పొందుగుల పెద్దిరెడ్డి,తదితరులు పాల్గొన్నారు.





## అహర్ రెజిమెంట్ పోరాట సాధన కలశ యాత్ర

అగ్నిన్యూస్,గిద్దలూరు(జులై18): శ్రీ శ్రీ వేణుగోపాల స్వామి దేవస్థానం నందు అహర్ రెజిమెంట్ కలశ యాత్ర పురస్కరించుకొని స్వామివారికి పూజా కార్యక్రమం అనంతరం సభ, సన్మాన కార్యక్రమం ఓ వెంకటయ్య యాదవ్ అధ్యక్షత లో నిర్వహించడం జరిగినది. ఈ సభకు ముఖ్య అతిథులుగా బంక దత్తాత్రేయ యాదవ్, ఎస్ మహేశ్వరి యాదవ్, నాగమల్లేశ్వరి యాదవ్, ఎన్ రామలింగయ్య యాదవ్, టి శివ పాని యాదవ్, కే వైష్ణవ్ చరణ్ యాదవ్, గిద్దలూరు నియోజకవర్గ ఆంధ్రప్రదేశ్ యాదవ సంఘం అధ్యక్షులు జె బాలయ్య యాదవ్,వైస్ ప్రెసిడెంట్ ఎన్ పీరయ్య యాదవ్, ప్రధాన కార్యదర్శి కే శ్రీనివాసులు యాదవ్, విజయ గౌరీ యాదవ్, వేణు గోపాల స్వామి గుడి పాలక మండల కమిటీ సభ్యులందరూ పాల్గొని యాదవుల యొక్క విశిష్టతను, యాదవుల చరిత్రను యాదవులకున్న గొప్ప లక్షణాలను యాదవులు ప్రపంచవ్యాప్తంగా గుళ్ళకి, వివిధ దశలలో వారు చేసిన సేవలను ముఖ్యంగా యాదవ రాజులు వారి పాలన దక్షత గురించి మంచి విషయాలను చర్చించడం జరిగినది. కలశ యాత్రలో భాగంగా కలశానికున్న ప్రాధాన్యత అహర్ రెజిమెంట్ గురించి అందరికీ అర్థమయ్యే విధంగా కీలక సూచనలు సందేశాలను పంచుకోవడం జరిగినది. కార్యవర్గ నియమాలను అభివృద్ధి కార్యక్రమాలకు సభ్యుల కమిటీలను నిర్ణయించుకునే విధంగా శిక్షణా కార్యక్రమాల గురించి సంభాషించడం జరిగినది. ఈ కార్యక్రమంలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేసినటువంటి యాదవ పెద్దలు,యాదవ కుటుంబ సభ్యులందరికీ పేరుపేరునా అధ్యక్షులు ధన్యవాదాలు తెలిపారు.



## అభివృద్ధి కార్యక్రమాల్లో ప్రజాప్రతినిధులు సామాజిక బాధ్యతతో భాగస్వాములవ్వాలి

అగ్నిన్యూస్,గిద్దలూరు(జులై18):అభివృద్ధి కార్యక్రమాల్లో ప్రజాప్రతినిధులు సామాజిక బాధ్యతతో భాగస్వాములు అవ్వాలనీ ఎమ్మెల్యే ముత్తుముల అశోక్ రెడ్డి తెలిపారు.ఆయన  అధ్యక్షతన కంబం డివిజన్‌కు చెందిన ఎస్.డి.సి, ఎంపిడివోలు ఇతర శాఖల అధికారులతో శుక్రవారం సమీక్షా సమావేశం గిద్దలూరులోని శాసనసభ్యుల కార్యాలయంలో నిర్వహించబడింది.ఈ సమావేశంలో ఆర్థికంగా వెనుక బడిన కుటుంబాల గుర్తింపు, వారి అభివృద్ధికి అవసరమైన పథకాల సమన్వయం, అధికారుల ధాత్రత్వ బాధ్యత, ప్రభుత్వ మార్గదర్శకాల అమలు, స్థానిక పరిస్థితులకు అనుగుణంగా అభివృద్ధి ప్రణాళికల రూపకల్పనపై విస్తృతంగా చర్చ జరిగింది.ఆర్థికంగా వెనుకబడిన కుటుంబాలను గుర్తించడం తొలి అంచెగా భావించి, వారి ఆర్థిక, సామాజిక స్థితిలో మార్పు కోసం తగిన చర్యలు తీసుకోవాలని సమావేశంలో చర్చించారు. ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలలో వీరికి ప్రాధాన్యత ఇవ్వడం ద్వారా, వ్యక్తిగత వృద్ధి, ఉపాధి, ఆరోగ్యం, విద్య వంటి అవసరాలపై ప్రత్యేక దృష్టి పెట్టాల్సిందిగా శాసనసభ్యులు సూచించారు.యం పి డి ఓ లు, రెవెన్యూ, వ్యవసాయం, గ్రామీణాభివృద్ధి, సంక్షేమ శాఖల మధ్య సమన్వయం ద్వారా ఆర్థికంగా వెనుకబడిన కుటుంబాలకు అవసరమైన అన్ని రకాల సహాయాలను సమన్వితంగా అందించేందుకు చర్యలు తీసుకోవాలని సూచించారు.ప్రతి అధికారి ఆర్థికంగా వెనుకబడిన కుటుంబాలను సేవా దృక్పథంతో, మానవతా ధృక్పథంతో అనుసంధానంగా ఉండి, వారి జీవన ప్రమాణాలను మెరుగుపరిచేలా కృషి చేయాలని సూచించారు.అధికార యంత్రాంగానికి సక్రమంగా సహకరించాలని అభిప్రాయపడారు.శాసనసభ్యులు పేర్కొన్న ముఖ్యమైన అంశంగా ఆర్థికంగా వెనుకబడిన కుటుంబాలను గుర్తించి, వారిని దత్తత తీసుకునే విధంగా, ఒక్కో అధికారిని లేదా మార్గదర్శకుడిని వారి అభివృద్ధికి అంకితం అయ్యేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. దీనివల్ల ఆర్థికంగా వెనుకబడిన కుటుంబాలలో మార్పు చూపగల ఆదర్శ మార్గదర్శకులు ఎదగే అవకాశం ఏర్పడుతుందని తెలిపారు.



# మండల కేంద్రము సిఎస్ పురం లో అధ్వాన్నంగా రహదారులు



అగ్ని న్యూస్,కనిగిరి (జూలై 18): నియోజకవర్గం లోని మండల కేంద్రము సియస్ పురం లో రహదారులు అధ్వాన్నంగా తయారయ్యాయి. కొద్ది పాటి వర్షానికే నీరు రోడ్లపై నిలవడం తో గుంతలు జలమయం అయ్యాయి. మండల కార్యాలయం పోయే రహదారి మరి దారుణంగా ఉంది. గుంతల్లో నీళ్లు నిండి పాదచారులకు నరకం చూపిస్తుంది. పామూరు పోయే రహదారి, దివ్య పర్యాటక మఠం నారాయణ స్వామి ఆలయం కి పోయే రహదారి మరింత భయంకరంగా తయారయ్యాయి. మండల ప్రజా ప్రతి నిధులు అసలు పట్టించుకోవడం లేదు అని ప్రజలు విమర్శిస్తున్నారు. అధికారులు, ప్రజా ప్రతినిధులు గుంతలు పూడ్చుడానికి కృషి చేయాలని ప్రయాణికులు కోరుతున్నారు. నాయకుల అలసత్వం పట్ల ప్రజానీకం తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

# పోస్ట్ ఆఫీసు సేవలు తాత్కాలికంగా నిలిపివేత




అగ్ని న్యూస్,మార్కాపురం(జూలై 18): డివిజన్ పరిధిలోని అన్ని పోస్టాఫీసుల్లో ఈరోజు (జూలై 18) నుంచి 21వ తేదీ వరకు పోస్టల్ సేవలు తాత్కాలికంగా నిలిపివేయనున్నట్టు డివిజనల్ సూపరింటెండెంట్ శ్రీనివాస్ రావు తెలిపారు. ఈ సమయంలో కొత్త సాఫ్ట్వేర్‌ను ఇన్‌స్టాల్ చేస్తున్న కారణంగా, అన్ని రకాల పోస్టల్ సేవలు నిలిపివేయనున్నారు. వినియోగదారులు సహకరించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.



# డివిఎంపి కమిటీ సభ్యునిగా వీరభద్రాచారి నియామకం



అగ్ని న్యూస్, ఒంగోలు (జులై 18) : ప్రకాశం జిల్లా వనం మనం కమిటీ సభ్యుడు గా వాలంటీర్ ఎన్విరాన్మెంటల్ ఆర్గనైజేషన్ చైర్మన్ జి.వీరభద్రాచారి నియమి తులు అయ్యారు. ఈ మేరకు జిల్లా అటవీ అధికారి కె.రాజశేఖరరావు ఉత్తర్వులు జారీ చేశారు. జిల్లా కలెక్టర్ అధ్యక్షతన ,జిల్లా అన్ని శాఖల అధికారులు సభ్యులుగా ఉండే ఈ కమిటీలో పర్యావరణ పరిరక్షణ సంస్థ(ఎన్జీవో) కోటాలో వీరభద్రాచారి నియామకం జరిగింది. ఈ సందర్భంగా వీరభద్రాచారి మాట్లాడుతూ నా పై విశ్వాసం ఉంచి జిల్లా వనం మనం కమిటీ సభ్యుడు గా నియమించిన కలెక్టర్ కి,అటవీ అధికారి కి ఈ నియామకానికి సహకరించి,సిఫారసు చేసిన ఎంపి మాగుంట శ్రీనివాసులురెడ్డి కి కృతజ్ఞతలు తెలిపారు. రానున్న కాలంలో జిల్లా మంత్రులు డోలా బాల వీరాంజనేయ స్వామి,గొట్టిపాటి రవికుమార్, ఒంగోలు ఎంపీ మాగుంట, ఎమ్మెల్యే దామచర్ల జనార్ధనరావు మరియు జిల్లాలోని ఎమ్మెల్యేల సహకారంతో వనం మనం కార్యక్రమం విజయవంతం నకు కృషి చేసి గ్రీన్ ఒంగోలు, గ్రీన్ ప్రకాశం ఆవిష్కరణకు కృషి చేస్తానని వీరభద్రాచారి అన్నారు.

స్థాపితం : 2001
శ్రీ విద్య కోచింగ్ సెంటర్
బ్రాంచ్ -1 : ఆంజనేయ స్వామి గుడి ప్రక్కన
బ్రాంచ్ -2 : ఐడియల్ కాలేజి బజార్, మార్కాపురం
నవోదయ కోచింగ్
నవోదయ విద్యాలయంలో ...
6 వ తరగతి ప్రవేశం కొరకు శిక్షణ ఇవ్వబడును
నవోదయ / సైనిక్ స్కూల్ కోచింగ్ వలన
విద్యార్థులకు మ్యాథ్స్ పైన గణనీయమైన పట్టు లభిస్తుంది
మరియు లాజికల్ థింకింగ్ అలవడుతుంది.
అడ్మిషన్లు జరుగుచున్నవి
హాస్టల్ వసతి కలదు
DIRECTOR : Ch.Sreedhar, M.A.,B.Ed
Cell : 94407 07022

ఎప్పుడు నిత్య నూతనంగా
ప్రతి క్షణం ప్రగతిశీలంగా
ఇది ....
'అన్న' వారి విద్యాలయం .....
ఆధునిక దేవాలయం



A.V.RAMBABU
Chairman , M.L.A. Giddalur
KITS
KRISHNA CHAITANYA INSTITUTE OF TECHNOLOGY & SCIENCES
Affiliated to JNTUK, KAKINADA | Approved by AICTE, NEW DELHI



A.KRISHNA CHAITANYA
Sec & Correspondent
B.TECH
CSE - 180
ECE - 90
AI&ML (Artificial Intelligence & Machine Learning) - 60
CSE-AI (Artificial Intelligence) - 60
Civil - 30
M.TECH
VLSI & EMBEDDED SYSTEMS - 18
MBA - 60
100% PLACEMENTS
EAPCET/ECET CODE KCIT
MBA/ICET CODE KCIM
Only Institution with NAAC ACCREDITATION in Western Prakasam
మార్కాపురం, ప్రకాశంజిల్లా - 523 316
Contact : 9153409999, 9153019999



Printed, Published & Owned by K.V.RAMANA RAO, APTEL 0548/01/1997 SV Printers - Markapur.(K.Rama Krishna- 9441533080/ 8309890844)